


ఎలక్ట్రిక్ బస్సుల ప్రారంభోత్సవం


# ప్రజాపక్షం

## జిల్లా అనుబంధం

నల్లగొండ సూర్యాపేట యాదాద్రి

మంగళవారం | 10 జూన్ , 2025 | పేజీలు : 06


# దేశంలోనే రోల్ మోడల్‌గా భూభారతి

## మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** దేశంలోనే రోల్‌మోడల్‌గా అద్భుతమైన భూభారతి చట్టాన్ని రైతులకు ఆగస్టు 15న పూర్తిస్థాయిలో అందించనున్నామని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. సోమవారం మిర్యాలగూడ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో నిర్వహించిన ఇందిరమ్మ ఇండ్ల పట్టాలు, ఇండ్ల స్థలాల పట్టాలు అందించే సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. రెవెన్యూ సదస్సుల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించామన్నారు. నాలుగు జిల్లాల్లో నాలుగు మండలాల్లో భూభారతి పైలట్ ప్రాజెక్టుగా అమలు చేసి ప్రస్తుతం జూన్ 2న అన్ని జిల్లాల్లో భూభారతి చట్టాన్ని అమలు చేస్తున్నామన్నారు. ప్రతి రెవెన్యూ గ్రామానికి రెవెన్యూ ఆఫీసర్‌ను 10వేల రెవెన్యూ గ్రామాల్లో నియమిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా పేదోడి కలను నెరవేర్చేందుకు 20లక్షల ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పూర్తి చేస్తామన్నారు. 90వేల ఇండ్లు వారంలోగా గ్రౌండింగ్ చేస్తామన్నారు. ఇందిరమ్మ ఇండ్లు, భూభారతిని అందిస్తున్నామన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని గాడిలో పెడ్తూ పేదోడికి ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నామన్నారు. అదేవిధంగా మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలోని ఎత్తిపోతల పథకాల నిర్మాణం వేగంగా జరుగుతుందని అన్నారు. ప్రతి ఒక్కరికి ఆరు కిలోల సన్నబియ్యం సక్రమంగా అందిస్తున్నామన్నారు. పేదలకు రేషన్‌కార్డులు ఇవ్వడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. 73లక్షల టన్నుల ధాన్యం రికార్డు స్థాయిలో కొనుగోలు చేశామన్నారు. మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలతో ప్రజలకు మేలు జరుగుతుందన్నారు. రోడ్లు, భవనాల నిర్మాణాల కోసం కేంద్రంపై ఒత్తిడి తీసుకొచ్చి ప్రత్యేకంగా నిధులు మంజూరు చేయిస్తానని అన్నారు. ఎమ్మెల్యేలు బత్తుల లక్ష్మారెడ్డి, వేముల వీరేశం, ఎమ్మెల్సీ శంకర్‌నాయక్, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, అదనపు కలెక్టర్ శ్రీనివాస్, సబ్ కలెక్టర్ నారాయణ్‌అమిత్‌లు పాల్గొన్నారు.



## మంత్రి కోమటిరెడ్డి ఆకస్మిక తనిఖీ

**ప్రజాపక్షం/నల్లగొండ :** తెలంగాణ రాష్ట్ర రోడ్లు , భవనాలు,సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి నల్లగొండ జిల్లాలోని మున్సిపల్ కార్యాలయం,ఆర్‌డిఓ కార్యాలయాలను ఆకస్మికంగా సందర్శించి అక్కడి పరిపాలనా పరిస్థితులు,అధికారుల పనితీరు,ప్రజలకు అందుతున్న సేవల తీరును సమీక్షించారు.ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి పలు ఫైళ్లను పరిశీలించి,అధికారులను ప్రశ్నించారు.ప్రజలకు నాణ్యమైన సేవలు అందించడంలో ఏ విఫలత కూడా సహించబోమని హెచ్చరించారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రత్యక్షంగా విని,తగిన సూచనలు కూడా ఇచ్చారు. జిల్లా అభివృద్ధిలో ప్రతి అధికారికుడు తన బాధ్యతను నిబద్ధతతో నిర్వహించాలని మంత్రి గారు అన్నారు.ఈ ఆకస్మిక తనిఖీలు జిల్లా పరిపాలనలో జవాబుదారీతనాన్ని పెంపొందించడానికి,ప్రజల నమ్మకాన్ని పెంచడానికి దోహదపడతాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

# 'గోపాల మిత్రల' పరిస్థితి అగమ్య గోచరంగ



**ప్రజాపక్షం/గుండాల:** తెలంగాణ రాష్ట్రంలో గోపాల మిత్రల పరిస్థితి అగమ్య గోచరంగా ఉందని, నెలలు గడుస్తున్నా నేటికి వేతనాలు అందక గోపాల మిత్రల కుటుంబాలు ఆర్థిక ఇబ్బందుల్లో కొట్టుమిట్టాడుతున్నాయని యాదాద్రి భువనగిరి జిల్లా గోపాల మిత్రల గౌరవ అధ్యక్షులు వంగూరి గోవింద్ ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం ఆయన మాట్లాడుతూ గత సంవత్సరం అక్టోబర్ నెల నుండి నేటికి గోపాల మిత్రలకు వేతనాలు అందలేదని చాలి చాలని వేతనాలతో ఇబ్బందులను ఎదుర్కొంటున్న నేపథ్యంలో వేతనాలు రాక తీవ్ర ఆర్థిక ఇబ్బందులకు గురిఅవుతున్నారని ఆయన అన్నారు. క్షేత్ర స్థాయిలో పశువులకు వైద్యచికిత్స లు నిర్వహించాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం 2001లో గోపాల మిత్ర పథకానికి శ్రీకారం చుట్టిందని, పశు వైద్యశాలలకు దూరంగా ఉన్న గ్రామాలలో పశువులకు వైద్య సేవలు అందించేందుకు మండలాలలో ఆసక్తి కలిగిన కొందరిని గోపాల మిత్రలుగా నియమించి, సీజన్‌లో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించే వ్యాధి నిరోధక టీకాల సమయంలో గోపాల మిత్రలు వైద్యులకు సహాయకులుగా పనిచేస్తూ వస్తున్నారని. తెలంగాణ రాష్ట్రం ఏర్పాడ్డాక 2019 నవంబర్ నుండి రూ. 8500లకు వారి వేతనాలు పెంచారని, 2021లో పిఎఫ్‌తో కూడిన వేతనం రూ. 11,050లను గోపాల మిత్రలకు ఇచ్చేందుకు చర్యలు తీసుకున్నారు. రెగ్యులర్ అవుతుందనే ఆశతో చాలీచాలని వేతనాలతో కాలం వెళ్లదీస్తున్న తరుణంలో గత సంవత్సరం అక్టోబర్ నెల నుండి నేటికి గోపాల మిత్రలకు వేతనాలు అందకపోవడంతో గోపాల మిత్రలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తక్షణమే ప్రభుత్వం, అధికారులు స్పందించి పెండింగ్ వేతనాలు అందజేసి ప్రతి నెల వేతనాలు సక్రమంగా అందే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# ప్రజావాణి దరఖాస్తులపై ప్రత్యేక శ్రద్ధ

## ప్రజలకి సేవ చేయటమే ఉద్యోగుల బాధ్యత

## సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్‌నంద్ లాల్



**ప్రజాపక్షం/సూర్యాపేటకలెక్టరేట్:** రాష్ట్ర స్థాయి, జిల్లాస్థాయి ప్రజావాణిలో వచ్చే దరఖాస్తులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి పరిష్కరించాలని, అధికారులకు జిల్లా కలెక్టర్ తేజస్‌నంద్ లాల్ పవార్ సూచించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో జిల్లా అదనపు కలెక్టర్ పి.రాంబాబుతో కలిసి జిల్లా కలెక్టరేట్ తేజస్‌నందలాల్ పవార్ పాల్గొని అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలకు సేవ చేయడమే ఉద్యోగుల బాధ్యత అని, అధికారులు, ప్రజల కోసం అందుబాటులో ఉండి పనిచేయాలని, ఒక వేళ విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. జిల్లాస్థాయి అధికారులు,సిబ్బందితో సమావేశం నిర్వహించి, విధులు, రిజిస్టర్‌ల నిర్వహణ, ఫైల్స్ సరైన పద్ధతిలో నిర్వహించేందుకు దిశా నిర్దేశం చేయాలని సూచించారు. భూ సమస్యలకు సంబంధించిన దరఖాస్తులు సమర్పించేందుకు జిల్లా స్థాయి ప్రజావాణికి రావాల్సిన అవసరం లేదని, జూన్ 20 వరకు ప్రతి గ్రామంలో రెవిన్యూ అధికారులచే సదస్సులు నిర్వహించడం జరుగుతుందని, భూ సమస్యలు ఏమైనా ఉంటే ఆ గ్రామాలలో జరిగే రెవిన్యూ సదస్సులలో అన్ని డాక్యుమెంట్లు జతచేసి దరఖాస్తులు సమర్పించాలని సూచించారు. కోదాడ మండలం రామలక్ష్మిపురం గ్రామానికి చెందిన మీగడ నర్సింహరావు కుమారుడు చరణ్‌కుమార్ భవిత కేంద్రం ద్వారా విద్యను బోధించాలని విద్యాశాఖ అధికారులకు అదేశించారు. గ్రౌండ్ లెవన్ వాటర్ ఏ స్థాయిలో ఉందో అటవి శాఖ ద్వారా వర్షం నీటి వినియోగం, వ్యవసాయం శాఖ ద్వారా ఏ పంటలకు ఎంత నీరు వినియోగిస్తున్నారో, ఉద్యానవన శాఖ ద్వారా డ్రిప్ట్, మైక్రో ఇరిగేషన్ వివరాలు, ఆర్‌డబ్ల్యూఎస్ ద్వారా బోర్ లెవల్ వివరాలు, ఇండ్రస్టిస్ ద్వారా పరిశ్రమలు ఎంత నీరు వినియోగిస్తున్నారో పంచాయతీరాజ్, మున్సిపాలిటీలు, గ్రౌండ్ వాటర్ రిసోర్స్ వివరాలు 15 రోజులలో సమర్పించాలని అదేశించారు. ప్రజావాణిలో భూ సమస్యలకి సంబంధించి ఎంపీడీవోలకు 31, హౌసింగ్ శాఖకు 4, సంక్షేమశాఖకు 3, మిగిలిన వివిధ శాఖలకు 15 దరఖాస్తులు, మొత్తం 64 దరఖాస్తులు వచ్చాయని, వీటిని అధికారులు త్వరగా పరి

# సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యుడిగా ప్రభాకర్‌గౌడ్



ప్రజాపక్షం/నూతన్‌కల్: మండల పరిధిలోని చిల్ప కుంట్ల గ్రామానికి చెందిన సిపిఐ మండల కార్యదర్శి తొట్ల ప్రభాకర్‌గౌడ్‌ను సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్ను కున్నట్లు సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు సోమవారం తెలిపారు. ఆదివారం జిల్లా కేంద్రంలో జరిగిన నాల్గవ మహాసభలలో కౌన్సిల్ సభ్యులుగా ప్రభాకర్‌గౌడ్‌ను ఎన్నుకున్నట్లు వారు తెలిపారు. ఈసందర్భంగా ప్రభాకర్‌గౌడ్ మాట్లాడుతూ పార్టీ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తానని అన్నారు. నా ఎన్నికకు సహకరించిన రాష్ట్రకమిటీ, జిల్లా కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వెంకటరెడ్డి, నారాయణ, వెంకటేశ్వర్లు, ఏడుకొండలు, లింగయ్య పాల్గొన్నారు.

# నేడు మండలానికి ఎమ్మెల్యే అయిలయ్య రాక

ప్రజాపక్షం/గుండాల; యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండల కేంద్రంలోని స్థానిక ఎంపిడివో కార్యాలయంలో కళ్యాణ లక్ష్మీ, షాదీముబారక్ చెక్కుల పంపిణీ, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు పట్టాల పంపిణీ కార్యక్రమానికి నేడు ప్రభుత్వ విప్, ఆలేరు ఎంఎల్‌ఎ బీర్ల అయిలయ్య విచ్చేస్తున్న సందర్భంగా మండల ప్రజా ప్రతినిధులు, నాయకులు, అధికారులు కళ్యాణ లక్ష్మీ, షాదీముబారక్, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు సకాలంలో విచ్చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంపిడివో దేవేందర్‌రావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.

# వెంపటి 252, గొట్టెపర్తిలో 111 దరఖాస్తులు



ప్రజాపక్షం/తుంగతుర్తి: భూ భారతి రెవెన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని తహసిల్దార్ దయానందం అన్నారు. సోమవారం మండల పరిధిలోని వెంపటి, గొట్టెపర్తి గ్రామాల్లో రెవిన్యూ మహాసభలు నిర్వహించి మాట్లాడారు. భూ భారతితో భూ సమస్యలు పరిష్కారం అవుతాయని, దరఖాస్తు చేసుకుంటే పరిశీలించి పరిష్కరిస్తామన్నారు. వెంపటి 252 దరఖాస్తులు, గొట్టెపర్తిలో 111 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో ఆర్‌ఐలు రవీందర్‌రెడ్డి, శ్రీనివాస్, జూనియర్ అసిస్టెంట్లు జోహార్, శ్రావణ్, మహేష్, రాము పాల్గొన్నారు.

# ఆర్థిక సహాయం అందజేత

ప్రజాపక్షం/గుండాల; యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం బండకొత్తపల్లి గ్రామానికి చెందిన చీకటి సోమయ్య ఇటీవల మరణించడం జరిగింది. సోమవారం వారి కుటుంబానికి ఎంఎల్‌ఏ బీర్ల అయిలయ్య మార్గదర్శంతో కృష్ణారెడ్డి ఆదేశానుసారం ఆలేరు యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ గద్వాల ఉపేందర్ రూ. 5వేల ఆర్థిక సహాయం అందజేశారు.



# డిప్యుటేషన్ల పేరుతో దందాను అరికట్టాలి

ప్రజాపక్షం/సూర్యాపేటకలెక్టరేట్: సూర్యాపేట జిల్లా వైద్య ఆరోగ్యశాఖలో డిప్యుటేషన్ల పేరుతో జరుగుతున్న దందాను అరికట్టాలని తెలంగాణ జన సమితి జిల్లా అధ్యక్షులు గట్ల రమాశంకర్ ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం జిల్లా పార్టీ నాయకులతో కలిసి జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రమాశంకర్ మాట్లాడుతూ జిల్లా వైద్య ఆరోగ్యశాఖలో గత కొంతకాలంగా అవినీతి కథనాలు వినిపిస్తున్నాయని, మండల ఆఫీసర్లుగా ఉండాల్సిన డాక్టర్లు పలు ప్రోగ్రాములకు జిల్లా అధికారిగా డిప్యుటేషన్‌లో చలామణి అవుతున్నారు. గత కొన్నేళ్లుగా వైద్య ఆరోగ్యశాఖ ఉద్యోగులు అధికార పార్టీ నాయకులతో క్యాంపు కార్యాలయంలో తిరుగుతూ అక్రమాలకు పాల్పడుతున్నారు. పైరవీలతో వారికిక అనుకూలమైన వారిని డిప్యుటేషన్ వేయించుకుని కిందిస్థాయి ఉద్యోగులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. అవినీతికి పాల్పడ్డ అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు జన సమితి జిల్లా నాయకులు కొల్లు కృష్ణారెడ్డి, ఎస్‌సిసెల్ జిల్లా అధ్యక్షులు బచ్చలకూర గోపి, విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు బొమ్మగాని వినయ్‌గౌడ్, సుమన్, సతీష్, వెంకట్ పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధులు రాకుండా పరిసరాలు పరిశుభ్రం



ప్రజాపక్షం/సూర్యాపేటటౌన్: రానున్న వర్షాకాలం దృష్ట్యా ప్రజలు తమ పరిసరాలలో, ఇండ్లలో నీరు నిల్వ లేకుండా పరిశుభ్రంగా ఉంచుకొని సీజనల్ వ్యాధులు రాకుండా చూసుకోవాలని మున్సిపల్ కమిషనర్ బి.శ్రీనివాస్ అన్నారు. సోమవారం 100 రోజుల ప్రణాళికలో భాగంగా 8వ వార్డు లో గ్రామ పంచాయతీ కుసుమవారి గూడెంలో ప్రజలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటి యాజమానులు తమ ఇండ్లలోని తడి, పొడి చెత్తను వేరు చేసి మున్సిపల్ వాహనాలకు ఇవ్వాలని, రోడ్లపై చెత్త వేయవద్దని ర్యాలీ నిర్వహించారు. వీధి కుక్కల పట్ల జాగ్రత్త వహించి చిన్న పిల్లలను కుక్కల వద్దకు వెళ్లకుండా చూడాలన్నారు. పెంపుడు కుక్కులకు టీకాలు వేయించి మెడకు బెల్టు ఏర్పాటు చేయాలన్నారు. నిరుపేద మహిళలను గుర్తించి వారిని స్ట్రీట్ వెండర్ గ్రూప్‌గా తయారు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ డిఈ సత్యారావు, సానిటరీ ఇన్స్‌పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్, ఎన్విరాన్‌మెంట్ ఇంజనీర్ శివప్రసాద్, వార్డు అధికారి యశ్వంత్, సయ్యద్ సమ్మి, టిఎంసి శ్వేత, గుండు నాగరాజు పాల్గొన్నారు.

# ప్రజలు లయన్స్‌క్లబ్ సేవలను వినియోగించుకోవాలి



ప్రజాపక్షం/తుంగతుర్తి: గ్రామీణ ప్రాంత ప్రజలు లయన్స్‌క్లబ్ సేవలను వినియోగించుకోవాలని లయన్స్‌క్లబ్ ఐ హస్పటల్ జిల్లా వైస్ చైర్మన్ గుడిపూడి వెంకటేశ్వరరావు అన్నారు. సోమవారం తుంగతుర్తి మండల కేంద్రంలోని విశ్రాంత ఉద్యోగుల భవనంలో ఉచిత కంటి వైద్య శిబిరంను నిర్వహించారు. ఈసందర్భంగా లయన్స్‌క్లబ్ జిల్లా అధ్యక్షులు కొండపల్లి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ లయన్స్‌క్లబ్ సేవలు మారుమూల గ్రామాలకు విస్తరించాలన్నారు. ఇప్పటివరకు వందలాదిమంది నిరుపేదలకు కంటి ఆపరేషన్‌లతో పాటు మరెన్నో సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టారని అన్నారు. అనంతరం ప్రముఖ వ్యాపారవేత్త పులుసు వెంకన్నగౌడ్ షుగర్ నిర్ధారణ పరికరాలను ఉచితంగా లయన్స్‌క్లబ్‌కు అందజేశారు. ఈ వైద్య శిబిరంలో 150 మంది పాల్గొని కంటి పరీక్షలు చేయించుకున్నారు. కావాల్సిన వారికి కంటి అద్దాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎనగందుల సంజీవ, ఐ హస్పటల్ విజన్ టెక్నీషియన్ బంగారు స్వాతి, ఆర్గనైజర్లు వీరేంద్రచారి, భీష్మప్రియా, క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

# రెవెన్యూ సదస్సులను సద్వినియోగం



ప్రజాపక్షం/కొండమల్లేపల్లి; రైతుల భూ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం నిర్వహిస్తున్నటువంటి భూ భారతి చట్టం రెవెన్యూ సదస్సులను మండల పరిధిలోని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని మాజీ ఎంపిపి దూదిపాల రేఖ శ్రీధర్‌రెడ్డి లు అన్నారు. సోమవారం మండల పరిధిలోని కొల్‌ముంతల్‌పహాడ్, అచ్చంపేట్‌పట్టి పేర్వాల రెవెన్యూ గ్రామాలలో తహశీల్దార్ నరేందర్, డిప్యూటీ తహశీల్దార్ ప్రశాంత్‌ల ఆధ్వర్యంలో రెవెన్యూ అధికారులు రెవెన్యూ సదస్సులను నిర్వహించి రైతుల వద్ద నుండి భూ సమస్యల దరఖాస్తులను స్వీకరించారు. కొల్‌ముంతల్‌పహాడ్ రెవెన్యూ సదస్సులో మాజీ ఎంపిపి రేఖ శ్రీధర్‌రెడ్డిలు పాల్గొన్నారు. అచ్చంపేట్‌పట్టి పేర్వాలలో 6 దరఖాస్తులు, కొల్‌ముంతల్‌పహాడ్ రెవెన్యూ పరిధిలో 20 దరఖాస్తులు మొత్తం 26 దరఖాస్తులు వచ్చాయని తహశీల్దార్ పేర్కొన్నారు. ఈ సదస్సులలో ఎంఆర్‌ఐ ఓర్సు శ్రీనివాస్, ఏఆర్‌ఐ ఐశ్వర్య రెడ్డి, సినియర్ అసిస్టెంట్ దయాకర్‌రెడ్డి, జూనియర్ అసిస్టెంట్లు శ్రీనివాస్, సుష్మ, సంగీత, కవిత, విఆర్‌ఏలు రామకృష్ణ, మహమూద్, రైతులు పాల్గొన్నారు.



# శ్రీగంగమ్మతల్లి అనుగ్రహంతో ప్రజలు సుభిక్షంగా ఉండాలి

ప్రజాపక్షం/కోదాద(చిలుకూరు): ఆధ్యాత్మికతతో గ్రామాల్లో ప్రజలు ఆత్మవిశ్వాసం పెరుగుతుందని కోదాడ మాజీ ఎమ్మెల్యే, బిఆర్‌ఎస్ నియోజకవర్గ ఇన్‌ఛార్జి బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. సోమవారం చిలుకూరు మండల కేంద్రంలోని యాదవుల ఆరాధ్యదైవమైన గంగమ్మ తల్లి జాతర సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయాల నిర్మాణాలతో గ్రామాల్లో ధర్మరక్షణ జరుగుతుందన్నారు. శ్రీగంగమ్మ తల్లి ఆశీస్సులతో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలన్నారు. గ్రామ దేవతలను ఆరాధించడం తెలంగాణ సంస్కృతిలో భాగమన్నారు. గ్రామాల్లో జరిగే ఆధ్యాత్మిక కార్యక్రమాలకు తనవంతు సహకారం అందిస్తామన్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో మల్లయ్యయాదవ్‌ను ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో బిఆర్‌ఎస్ నాయకులు, యాదవ కులస్తులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ శంకర్‌నాయక్‌ను సన్మానం




ప్రజాపక్షం/మునగాల: ఇటీవల ఎమ్మెల్సీగా ఎన్నికై సూర్యాపేటకు విచ్చేసిన కేతావత్ శంకర్‌నాయక్‌ను జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, రైతు కమిషన్ సభ్యులు చెవిటి వెంకన్నయాదవ్ తో కలిసి సోమవారం జిల్లా కేంద్రంలోని వైట్‌హౌస్‌లో బంజార నాయకులు శాలువాలతో, పూలమాలలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ శంకర్‌నాయక్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీతోనే గిరిజనులకు రాజకీయ, విద్య, ఉద్యోగ ప్రాధాన్యత లభిస్తుందన్నారు. యావత్ బంజార జాతి కాంగ్రెస్ పార్టీకి అండగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి చకిలం రాజేశ్వరరావు, బంజార నాయకులు ధారావత్ వీరన్ననాయక్, గుగులోతు నాగునాయక్, ధారాసింగ్, వాంకుడోతు వెంకన్ననాయక్, గుగులోతు హుస్సేన్, సోమాని నాయక్ పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాలపై అవగాహన

ప్రజాపక్షం/కొండమల్లేపల్లి; నల్గొండ జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్ ఆదేశాల మేరకు సోమవారం మండల పరిధిలోని పెండ్లిపాకుల ఎక్స్‌రోడ్డు వద్ద రోడ్డు ప్రమాదాలపై వాహనదారుల డ్రైవర్లకు, ప్రజలకు ఎస్ఐ అజ్మీర రమేష్ డిటిఆర్‌టి బృందంచే అవగాహన కల్పించారు. రోడ్డు భద్రత నియమాలు, పాటించాల్సిన జాగ్రత్తలు, ఆల్కాహాల్, మత్తు పదార్థాలు తీసుకొని డ్రైవింగ్ చేయడం వలన జరిగే అనర్థాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించాలని, సెల్ ఫోన్‌లో మాట్లాడుతూ డ్రైవింగ్ చేయకూడదని అన్నారు. వాహన దారులు అధికారంగా ప్రయాణికులను ఎక్కించుకోకూడదని సూచించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌సి రాజు, పోలీసు బృందం, చిన్నఅడిశర్లపల్లి మాజీ సర్పంచ్ గడ్డం శ్రీరాములు, డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.



## నేడు ఇందిరమ్మ ఇండ్ల పట్టాల పంపిణీ

**ప్రజాపక్షం/ఆత్మకూర్ (యం):** నేడు మండల కేంద్రంలో జరిగే కార్యక్రమంలో ప్రభుత్వ విప్, ఆలేరు శాసన సభ్యులు బీర్ల ఐలయ్య ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ, కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ చేయనున్నట్లు మండల కాంగ్రెస్ అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమానికి అన్ని గ్రామాలకు సంబంధించిన లబ్ధి దారులను హాజరయ్యేలా చూడాలని వారు కోరారు.

## నేడు కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

**ప్రజాపక్షం/మోటకొండూరు :** మోటకొండూరు మండల కేంద్రంలోని మహలక్ష్మి ఫంక్షన్ హాల్‌లో నేడు ప్రభుత్వ విప్ ఆలేరు నియోజక వర్గం ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య చేతుల మీదుగా మండలంలోని వివిధ గ్రామాల కళ్యాణ లక్ష్మి , శాదీ ముభారక్ లబ్దిదారులకు చెక్కులు పంపిణీ, ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు అందజేయనున్నట్లు లబ్దిదారులు సకాలంలో హజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మోట కొండూరు ఎంపిడిఓ ఇందిర తెలిపారు.

## ఇందిరమ్మ ఇండ్లకు ముగ్గులు



**ప్రజాపక్షం/భువనగిరి రూరల్ :** యాదాద్రి భువనగిరి జిల్లా, భువనగిరి మండలం వడపర్తి గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లు కార్యక్రమంలో భాగంగా వడపర్తి గ్రామంలో లబ్దిదారులు ముగ్గులు పోశారు. ఈ సందర్భంగా లబ్దిదారులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో భువనగిరి మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఎలిమినేటి క్రిష్ణారెడ్డి, కాంగ్రెస్ నాయకులు జిన్నసత్తయ్య, ఉడుత ధనకోటి జాపల్లి శేఖర్ మేడబోయిన ఆంజనేయులు, సంకూరి శ్రీకాంత్, ముడుగుల రమేష్, ఉద్దమారి రవి, జమ్మని ఇస్తారి, షానూర్ బాబా, ఎస్‌కె జహంగీర్, రసూల్, పాండాల శ్రీను పాల్గొన్నారు.

## రెవెన్యూ సదస్సుల పరిశీలన

**ప్రజాపక్షం/భువనగిరిరూరల్ :** భువనగిరి మండలంలోని సూరెపెల్లి గ్రామంలో భూభారతి రెవెన్యూ సదస్సులను సిసిఎల్‌ఏ సెక్రటరీ మకరంద్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన భూభారతి రెవెన్యూ సదస్సుల తీరును పరిశీలించి, రైతులను వారి సమస్యలకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. భూ భారతి చట్టాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రవీణ్ కు సంబంధించిన ఎలాంటి ఫిర్యాదులు ఉన్న వెంటనే రెవెన్యూ సదస్సులలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. రెవెన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిశీలించి, రైతులకు ఇబ్బందులు కలగకుండా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో భువనగిరి తహసీల్దార్ అంజిరెడ్డి, భువనగిరి ఎంపీడీవో శ్రీనివాస్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.



## అంబేద్కర్ యువజన సంఘం నూతన కమిటీ ఎన్నిక



**ప్రజాపక్షం/దేవరకొండ;** తెలంగాణ రాష్ట్రం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర కమిటి ఆదేశానుసారం రాష్ట్ర వ్యాప్తంగా అంబేద్కర్ యువజన సంఘాలను బలోపేతం చేయడానికి జిల్లా, నియోజకవర్గ, పట్టణ, మండల, గ్రామ, వార్డు నూతన కమిటిలను పరకటించుటకు తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం నల్గొండ జిల్లా అధ్యక్షులు కొండేటి వెంకట్ ఆదేశానుసారం నియోజకవర్గ ఇంచార్జ్ ఎర్ర ఆంజనేయులు అధ్యక్షతన నూతన కమిటిలను ఏర్పాటు చేయడం జరిగింది. నియోజకవర్గంలో అంబేద్కర్ యువజన సంఘం నూతన జిల్లా కార్యదర్శిగా సలికినేని టైగర్ జీవ, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శిగా కొండ్రపల్లి నగేష్, మండల అధ్యక్షులుగా సలికినేని సాలయ్య, చందంపేట మండల అధ్యక్షులుగా నాగిళ్ల వెంకటయ్య, కొండమల్లేపల్లి మండల అధ్యక్షులుగా కూర శ్రీకాంత్ లకు నియామక పత్రాలను అందించారు. ఈ సందర్భంగా ఎన్నికైన వారు మాట్లాడుతూ తమపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన జిల్లా అధ్యక్షులు కొండేటి వెంకట్, నియోజకవర్గ ఇంచార్జ్ ఎర్ర ఆంజనేయులు గార్లకు ప్రత్యేకమైన జై భీంలు తెలుపుతూ డా. అంబేద్కర్ యువజన సంఘం బలోపేతానికి కంకణ బద్దులై పని చేస్తామని తెలియజేశారు.

## భూభారతిలో మెరుగైన సేవలు




**ప్రజా పక్షం/మర్రిగూడ:** భూభారతిలో రైతులకు మెరుగైన సేవలు అందించడం జరుగుచుందని ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని చండూరు ఆర్‌డిఓ రమణ రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని వట్టిపల్లి గ్రామంలో జరుగుతున్న రెవెన్యూ సదస్సులో పాల్గొని మాట్లాడారు. రెవెన్యూ సదస్సులో రైతులు తమ భూములకి సంబంధించి అన్ని సర్టిఫికెట్లు జత చేసి భూ సమస్యలను దరఖాస్తు రూపంలో సమర్పించాలని తదుపరి అధికారులు క్షేత్ర స్థాయిలో విచారణ చేసి సమస్య పరిష్కరించడం జరుగుతుందని అన్నారు. లెంకలపల్లి లో ,39, వట్టిపల్లి లో,110, మొత్తము158, దరఖాస్తులు వచ్చాయని తాహసిల్దార్ జక్కర్తి శ్రీనివాస్ తెలిపారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ చంద్రశేఖర్ సీనియర్ అసిస్టెంట్ శ్రీను నాయక్, రెవిన్యూ ఇన్స్పెక్టర్ పాండురంగారెడ్డి, జహీర్ ఉద్దీన్, సిబ్బంది ఉన్నారు.

## రైతులు రెవెన్యూ సదస్సులను సద్వినియోగం



**ప్రజాపక్షం/చండూరుః** ప్రభుత్వం నిర్వహిస్తున్న భూ భారతి చట్టం 2025 ,రెవిన్యూ సదస్సులను భూ సమస్యలు గల రైతులు సద్వినియోగం చేసుకోవాలని చండూరు మండల కాంగ్రేస్ పార్టీ అధ్యక్షుడు కొరికి ఓంకారం రైతులకు సూచించారు. సోమవారం మండల పరిధిలోని ఉడుతలపల్లి గ్రామంలో నిర్వహించిన భూ భారతి రెవిన్యూ సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడుతూ గత ప్రభుత్వం తీసుకొచ్చిన ధరణి చట్టం వల్ల ప్రజలు ,రైతులు భూ సమస్యలు పరిష్కారం కాక తీవ్ర ఇబ్బందులు పడ్డారని అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు కాంగ్రేస్ ప్రభుత్వం ధరణి స్థానం లో భూ భారతి చట్టాన్ని తీసుకొచ్చి భూ సమస్యలు పరిష్కరించేందుకు శ్రీకారం చుట్టిందని అన్నారు. దీనిని భూ సమస్య ఉన్న ప్రతి రైతు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్ధార్ నిర్మల , గిర్ధావరి శేఖర్ , ఎఎంసి డైరెక్టర్ భూతరాజు ఆంజనేయులు , భుషిపాక శంకర్ , రెవిన్యూ సిబ్బంది , రైతులు పాల్గొన్నారు.

## అభివృద్ధిని చూసి ఓర్వలేక బిఆర్ఎస్ విమర్శలు

**ప్రజాపక్షం/మోటకొండూరు :** కాంగ్రేస్ పార్టీ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులు చూసి ఓర్వలేక బిఆర్ స్ శ్రేణులు అనవసర ఆరోపణలు చేస్తున్నారని మోటకొండూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గంగాపురం మల్లేష్ అన్నారు. ఆయన సోమవారం మోటకొండూరు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య పుట్టినరోజు సందర్భంగా తిరుమలాపూర్ లో పెద్ద ఎత్తున బహిరంగ సభ పెట్టి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఆలేరు నియోజకవర్గ అభివృద్ధికి 1500 కోట్ల రూపాయలతో శంకుస్థాపనలు చేసింది చూసి ఓర్వలేక, ఆలేరు ఎక్కడ అభివృద్ధి జరుగుతుందో అని భయపడి ఆలేరు రూపురేఖలు కాంగ్రెస్ ప్రజా పాలనలో మారిపోతాయని ఎంఎల్ఎ బీర్ల అయిలయ్య మీద లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. తలాపున ఉన్న తపాస్ పల్లి నుండి వచ్చే నీళ్లను సిద్ధిపేట ఎమ్మెల్యే హరీష్ రావు తన నియోజకవర్గానికి తీసుకెళ్తుంటే కళ్ళు లేని కబోదిలా చూశారే తప్ప రైతుల బాధలు తీర్చలేదని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైస్ ప్రెసిడెంట్ కొంతం మోహన్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ భాస్కరుని రఘునాథరాజు, గ్రామ శాఖ అధ్యక్షులు బుగ్గ కొమురయ్య, జిల్లా నాయకులు భూమండ్ల శ్రీనివాస్, మండల మహిళా అధ్యక్షురాలు బోయిని ఝాన్సీ, జిల్లా మహిళా కార్యదర్శి బోట్ల కవిత, బ్లాక్ మహిళ కాంగ్రెస్ అధ్యక్షులు మాజీ ఉప సర్పంచ్ శ్రీనివాస్,ఓయూ జేఏసీ నాయకులు కంకల ఏలేందర్, బాల్ద వెంకటేష్, మాజీ ప్రధాన కార్యదర్శి వంగాల మల్లేష్ , యువజన కాంగ్రెస్ మూటకొండూరు మండల ఉపాధ్యక్షులు జూకంటి మధు పాల్గొన్నారు





## యాదిరెడ్డికి నివాళులర్పించిన సిపిఐ నాయకులు

**ప్రజాపక్షం/ఆత్మకూర్ (యం):** మండల కేంద్రంలో కామ్రేడ్ యాస యాది రెడ్డి (70) శనివారం రాత్రి అనారోగ్యంతో మృతి చెందగా వారి పార్థివ దేహనికి సిపిఐ నాయకులు ఎర్ర జెండా కప్పి పూలమాల వేసి నివాళ్లు అర్పించి అతని కుటుంబానికి ప్రగడ సంతాప సానుభూతి తెలియజేశారు. సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి మాట్లాడుతూ యాస యాదిరెడ్డి నాటి నుంచి నేటి వరకు కమ్యూనిస్టుగానే బతికారని, కమ్యూనిస్టు పార్టీలో క్రియాశీలకంగా పనిచేస్తూ పార్టీ ఇచ్చిన కార్యక్రమాలకు, ఎన్నికలవేళ పార్టీ అభ్యర్థులకు, పార్టీ బలపరిచిన అభ్యర్థులకు మద్దతుగా నిలిచి వారి గెలుపుకు కృషి చేసే వారిని అన్నారు. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఉప్పుల ముత్యాలు, సిపిఐ మండల కార్యదర్శి మారుపాక వెంకటేష్, సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు జక్కా దయాకర్ రెడ్డి, బోబ్బల లాల్ రెడ్డి, కసరబోయిన సత్తయ్య, సిపిఐ పార్టీ ఆత్మకూరు శాఖ కార్యదర్శి పంజాల వెంకటేష్, సిపిఐ మండల నాయకులు యాసబుచ్చిరెడ్డి, సుల్తాన్ పురుషోత్తం, మజ్జిగ నరసయ్య, కాంగ్రెస్ నాయకులు భాస్కర్ పాల్గొన్నారు.

## మైనార్టీలకు సముచిత స్థానం ఇవ్వని మంత్రివర్గ విస్తరణ

**ప్రజాపక్షం/డిండి;** కాంగ్రెస్ ప్రభుత్వం ఇటీవల చేపట్టిన మంత్రి వర్గ విస్తరణలో మైనార్టీలకు సముచిత స్థానం దక్కలేదని డిండి టౌన్ బిఆర్ఎస్ యూత్ అధ్యక్షులు ఎండి. రషీద్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మైనార్టీల కోసం ఏ ఒక్క పథకం కూడా ప్రవేశపెట్టలేదన్నారు. మైనార్టీ మహిళల కోసం ఉచిత కుట్టు మిషన్లు పొందేందుకు దరఖాస్తు స్వీకరించి 10 నెలలు గడిచినా నేటి వరకు లబ్దిదారుల ఎంపిక జరగలేదన్నారు. షాదీ ముబారక్ పథకానికి దరఖాస్తు చేసుకున్న లబ్దిదారులకు సంవత్సరం దాటిన చెక్కులు అందటం లేదని, సిఎం ఓవర్సీస్ ఉపకార వేతనాలకు దరఖాస్తు చేసుకున్న విద్యార్దులకు కోర్సు ముగిసినప్పటికి ఉపకార వేతనాలు అందక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. పెండింగ్‌లో ఉన్న పోస్ట్ మెట్రిక్ స్కాలర్ షిప్‌లు విడుదలకు మోక్షం కలగటం లేదని, మైనార్టీ గురుకుల డిగ్రి కళాశాల, మైనార్టీ స్టడీ సర్కిళ్లు అందని ద్రాక్షగానే మిగిలాయన్నారు.

## నిరుపేద విద్యార్థికి ఆర్థిక సాయం

**ప్రజాపక్షం/నార్కట్‌పల్లిః** నిరుపేద కుటుంబానికి చెందిన పేద విద్యార్థికి ఆర్థిక ఇబ్బందుల కారణంగా చదువుకోవడానికి ఆటంకం కల్గడంతో ప్రముఖ వ్యాపారవేత్త సహాకారం అందించి ప్రోత్సహించారు. సోమవారం మండలానికి చెందిన ఔరవాణి గ్రామ విద్యార్థి ముక్కముల సైదులు ఆర్థిక ఇబ్బందుల వల్ల ఇంటర్మీడియట్ కోర్సును చదువులేని స్థితిలో ఉన్నాడని విషయం తెలిసిన జిల్లా కాంగ్రెస్ నాయకులు నీరుడు అశోక్ రెడ్డి , నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం ఉద్దీపన ఫౌండేషన్ ఆదర్శంగా తీసుకొని సోంత ఖర్చులతో గణేష్‌కు ఇంటర్ పూర్తి అయ్యే వరకు రెండు సంవత్సరాల ఉచిత ఎడ్యుకేషన్ ఇస్తానని ఆయన హామి ఇచ్చారు. దీనితో గణేష్ కుటుంబ సభ్యులు, స్నేహితులు ఆర్థిక సాయం అందించిన అశోక్ రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ఉచిత బస్సు ప్రయాణం విద్యార్థులపై భారం

**ప్రజాపక్షం/వలిగొండ ః** ఉచిత బస్సు ప్రయాణం పేరుతో, విద్యార్థుల బస్ పాస్‌ల పైన రేట్లు పెంచిన తెలంగాణ సర్కార్ భారతీయ జనతా పార్టీ యువమోర్చా మండల అధ్యక్షుడు శ్రీమందడీ రంజిత్ రెడ్డి స్థానిక మండల పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఉచిత బస్సు ప్రయాణం పేరుతో తెలంగాణ ఆర్టీసీని నష్టాల్లో నెట్టిందని, ఆ నష్టాన్ని పూడ్చడం కోసం చదువుకునే విద్యార్థుల బస్‌పాస్ రేట్లు పెంచిందని వారు ఎద్దేవా చేశారు. తక్షణమే కాంగ్రెస్ పెంచిన బస్ పాస్ రేట్లు తగ్గించకుంటే రానున్న రోజులలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని పత్రికా ప్రకటనలో వెల్లడించారు.

## మండల ప్రధాన కార్యదర్శిగా ఆంజనేయులు

ప్రజాపక్షం/దేవరకొండ : దేవరకొండ మండల భారతీయ జనతా పార్టీ మండల ప్రధాన కార్యదర్శిగా బొడ్డుపల్లి ఆంజనేయులు ఏకగ్రీవంగా ఎన్నికకావడం జరిగింది. ఈ సందర్భంగా బొడ్డుపల్లి ఆంజనేయులు మాట్లాడుతూ తనపై నమ్మకంతో మండల ప్రధాన కార్యదర్శిగా బాధ్యత ఇచ్చినందుకు పార్టీ కోసం కష్టపడి పనిచేసి బిజెపి అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. తన ఎన్నికకు సహకరించిన రాష్ట్ర, జిల్లా, మండల నాయకులకు ధన్యవాదాలు తెలిపారు.

## నేడు ఇందిరమ్మ ఇళ్ల పట్టాల పంపిణీ

ప్రజాపక్షం/వలిగొండ : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇందిరమ్మ ఇండ్ల పట్టాల పంపిణీ కార్యక్రమాన్ని వలిగొండ మండల కేంద్రం లోని దేవిశ్రీ గార్డెన్స్‌లో ఉదయం 11:30 గంటలకు భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలను పంపిణీ చేయనున్నారు.

## లారీ ఢీకొని వ్యక్తి మృతి

ప్రజాపక్షం/వలిగొండ : వలిగొండ మండలం ముద్దాపురం గ్రామానికి చెందిన సోలిపురం నర్సిరెడ్డి తండ్రి ముత్యం రెడ్డి తన వ్యవసాయ పనులు ముగించుకుని ఇంటికి తిరిగి వస్తున్న క్రమంలో తొర్రూర్, వలిగొండ రోడ్డు మీద వెనుక నుంచి వచ్చిన లారీ ఢీకొట్టడంతో తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రున్ని వెంటనే హైదరాబాద్‌లోని సాయి సంజీవని ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. మృతుని కుమారుడు సోలిపురం నరేందర్ రెడ్డి ఇచ్చిన ఫిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టామని వలిగొండ ఎస్సై వి.యుగంధర్ తెలిపారు.

## డ్రైనేజీ వ్యవస్థపై పట్టించుకోని అధికారులు

ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ : నార్కట్ పల్లి మండల కేంద్రంలో డ్రైనేజీ అస్తవ్యస్తంగా మారింది ప్రజలు ఎన్ని విజ్ఞప్తులు చేసినప్పటికీ పట్టించుకోని మండల అధికారులు అని తెలంగాణ జన సమితి జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పన్నాల గోపాల్ రెడ్డి, గుండెబోయిన నాగేశ్వరరావు యాదవ్‌లు ఆరోపించారు.సోమవారం జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నార్కట్ పల్లి మేజ గ్రామ పంచాయతీ పరిధి నాలుగో వార్డ్ లోని కొన్ని నివాస సముదాయాల మధ్య మురుగునీరు చేరి మురికి కోపంలో మారింది దీనితో దుర్గం, దుర్వాసనలతో కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు దోమలు కుప్పలు, కుప్పలుగా పెరుగుతున్నాయి అనారోగ్య బారిన పడు తామనే భయం ఒకవైపు ఇండ్లకు నష్టము జరుగుతుందో ఏమోనని స్థానికులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు గతంలో వర్షం కురిసి నప్పుడు ఇండ్లలో కూడా నీరు చేరడం జరిగింది. ఇండ్లు కూలి, ప్రమాదానికి గురి అయితే అధికారులే బాధ్యత వయించి నష్టపరిహారం చెల్లించవలసిన అవసరం ఉన్నది. అదేవిధంగా మండల కేంద్రంలోని నేషనల్ హైవే రోడ్డు నిర్మాణం పూర్తి కాకపోవడం వల న ప్రమాదాలకు గురి అవుతున్నారు వెంటనే కలెక్టర్ స్పందించి నిర్మాణం పూర్తి చేయాలనీ విజ్ఞప్తి చేశారు.



# ప్రశాంతంగా సామాజిక తనిఖీ ప్రజావేదిక

ప్రజాపక్షం/నార్కట్‌పల్లి: 2024/25 సంవత్సరంలో ఉపాధిహామి పథకంలో నిర్వహించిన పనులపై, రైతులకు, కూలీలకు అందించిన వేతనాలపై సామాజిక తనిఖీ లో భాగంగా 15 వ విడత తనిఖీని గత పదిరోజులుగా మండలంలోని అన్ని గ్రామాలలో అధికారులు తనిఖీలను, సమీక్షలను పర్యవేక్షించారు. ఈసందర్భంగా సోమవారం మండలకేంద్రం లోని మండల పరిషత్ కార్యలయ సమావేశ మందిరంలో ఉపాధి హామి సామాజిక తనిఖీ 15 వ విడత ప్రజావేదిక ను పివో ఉమేష్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. తనిఖీలో భాగంగా మండలంలోని 2024/25 ఆర్థిక సంవత్సరానికి నాల్గు కోట్ల పది లక్షల రూపాయలు ఖర్చు చేసినట్లు అధికారులు వెల్లడించారు. సామాజిక బృందం పదిరోజుల పాటు గ్రామాలలో పర్యటించి ఉపాధి హామీ పనుల అమలు తీరుపై సమీక్ష చేసి ప్రజావేదిక లో నివేదికలను సమర్పించారు. నివేదికలో సమగ్రంగానే పనులను నిర్వహించి, ఏటువంటి బకాయిలు లేకుండా రైతులకు గాని, కూలీలకు గాని చెల్లింపులు చేసినట్లు సామాజిక బృందం వెల్లడించారు. అనంతరం ప్రెసిడింగ్ ఆఫీసర్ నవీన్ కుమార్ ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ ఉపాధి హామి పథకం అమల్లో ఎటువంటి పొరపాట్లు జరుగకుండా సక్రమంగా నిర్వహించాలని సూచించారు. అదేవిధంగా కూలీలకు వంద రోజుల పని ఒక ఆర్థిక సంవత్సరంలో చూపించవలెనని తెలిపారు. డివివో వేణుగోపాల్ రావు , ఏపిఓ గౌతమి , ఎంపిడివో ఉమేష్, ఎంపీఓ సుధాకర్, ఏపిఓ యాదయ్య, క్లస్టర్ టీఎ శివ పాల్గొన్నారు.

# ఎఎస్‌డబ్ల్యుఓ తారాబాయ్‌పై చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌కు ఫిర్యాదు



ప్రజాపక్షం/భువనగిరి రూరల్ : రెవిన్యూ శాఖలో ప్రజా సేవకులుగా పనిచేస్తున్న మెరుగు కృష్ణ విధులకు ఆటంకం కలిగించి, దాడి చేసిన రామన్నపేట ఏఎస్‌డబ్ల్యూఓ తార బాయ్ పై చర్యలు తీసుకోవాలని కోరుతూ సోమవారం యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్కు తెలంగాణ ఫోర్త్ క్లాస్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. జూన్ రెండవ తేదీన జిల్లా కలెక్టర్, ఏవో సూచనల మేరకు విధులు నిర్వహిస్తున్న కృష్ణ పై అకారణంగా దాడి చేసిన అధికారాపై చర్యలు తీసుకోవాలని పోలీస్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. సెకండ్ ఫ్లోర్లో ముఖ్య అతిథులు వస్తున్నారని లిఫ్ట్ ఎవరు వాడకూడదని కలెక్టర్ చెప్పడంతో ఆ విషయాన్ని ఎస్ డబ్ల్యూ ఓ కు చెప్పారని, ఆమె ఆగ్రహంతో ఊగిపోతూ అతనిని నానా బూతులు తిడుతూ, చెప్పుతో కొట్టి తాడుతో బంధించింది అని తెలిపారు. ఈ విషయంపై జూన్ 5వ తేదీన భువనగిరి రూరల్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు, దాడి చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరినట్లు తెలిపారు. విధులకు ఆటం కలిగించడమే కాకుండా భౌతికంగా దాడి చేసి ఆత్మ గౌరవాన్ని దెబ్బతినేలా దూషించిన ఏ ఎస్ డబ్ల్యూ ఓ తార బాయి, ఔట్సోర్సింగ్ ఉద్యోగి రాహుల్ పై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఫోర్త్ క్లాస్ ఎంప్లాయ్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు కొండపల్లి సురేష్, కోశాధికారి వీ రమేష్, కే గిరి, సుదర్శన్, రాము కిరణ్ చంద్రయ్య, నరసింహ, జగన్, సత్యనారాయణ, రెవెన్యూ అధికారులు రామారావు, శ్రీకాంత్, సర్జి, జల కుమారి, సురేష్, అర్చన, స్వాతి దినేష్, ప్రణయ్, రాజు, మహేష్, వినోద్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# అక్రమ అరెస్టులను ఖండించాలి



ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ : శాంతియుతంగా కగారు ఆపరేషన్ ను ఆపేయ్యాలని ర్యాలీ తీస్తున్న వామపక్షపార్టీల, ప్రజాసంఘాల నాయకుల అరెస్టులను ఆదివాసీల హక్కుల పోరాట సంఘీభావ వేదిక కన్వీనర్ బట్టు రాంచంద్రయ్య తీవ్రంగా ఖండించారు. అంబేద్కర్ భవన్‌లో ఏర్పటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత 3 నెలల నుండి ఆదివాసీలను, మావోయిస్టులను వేటాడి, వెంటాడి బూటకపు ఎన్‌కౌంటర్ల లో జరుగుతున్న మానవహననం అమానవిమైనదని, అమానుషం అని రాజ్యాంగ వ్యతిరేకమని తెలిపారు.కగారు ఆపరేషన్‌ను వెంటనే ఆపాలని, మావోయిస్టులతో కేంద్ర ప్రభుత్వం శాంతి చర్చలు జరుపాలని సిందూరు యుద్ధాన్ని ట్రంప్ ప్రమేయంతో ఆపినప్పుడు అనేక మంది మేధావులు, బుద్ధి జీవులు కోరుకున్నప్పుడు మానవహణనాన్ని ఎందుకు ఆపడం లేదని ప్రశించారు. ఈ సమావేశంలో వేదిక కోఆర్డినేటర్ సిహెచ్ సుధాకర్ రెడ్డి, సిపిఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి,సిపిఐ (ఎంఎల్) నాయకులు కె అనంతరెడ్డి,ఇందూర్ సాగర్,బిసిపి నాయకులు పర్వతాలు పాల్గొన్నారు.

## మోదీ పాలన విజయాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలి



ప్రజాపక్షం/పెద్దఅడిశర్లపల్లి: 11 ఏళ్ల మోదీ పాలన విజయాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి బిజెపి పార్టీని బలోపేతం చేయాలని మండల ఇన్చార్జి గుండాల అంజయ్య అన్నారు.సోమవారం మండల అధ్యక్షుడు వలసని రామలింగం ఆధ్వర్యంలో మండల కార్యవర్గ సమావేశం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధానమంత్రి మోదీ 11 సంవత్సరాల ప్రభుత్వ సంకల్పంతో సాధించిన విజయాలను రచ్చ బండల ద్వారా ప్రజలకు వివరించారన్నారు.కాశ్మీర్ కోసం బిజెపి పార్టీ చేసిన పోరాటాలు త్యాగాలు 11ఏళ్ల మోదీ పాలన విజయాలపై చర్చించాలన్నారు.ప్రతి బూతులో కనీసం 11 మొక్కలు నాటాలని దిశా నిర్దేశం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు బెజవాడ శేఖర్,జిల్లా కౌన్సిల్ మెంబర్ వంగాల ప్రతాప్ రెడ్డి,సీనియర్ నాయకులు యుగంధర్ రెడ్డి పాల్గొన్నారు.



## గోవర్ధన్‌రెడ్డి సేవలు మరువలేనివి

ప్రజాపక్షం/చండూరు: కాంగ్రెస్ సీనియర్ నాయకుడు , మాజీ మంత్రి దివంగత రాజ్యసభ సభ్యులు పాల్వాయి గోవర్ధన్‌రెడ్డి 8వ వర్ధంతిని సోమవారం చండూరు లో ఘనంగా నిర్వహించుకున్నారు. మండల కేంద్రంలోని గుండ్రపల్లి చౌరస్తా వద్ద ఉన్న ఆయన విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు , కుటుంబ సభ్యులు క్షీరాభిషేకం చేసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పాల్వాయి కుమారులు పాల్వాయి శ్రవణ్‌కుమార్ రెడ్డి , పాల్వాయి శంతన్‌రెడ్డి,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్కల బిక్షంగౌడ్ , మునుగోడు మాజీ ఎంపిపి పొలగోని సత్యం ,సాపిడి రాములు, జంగయ్య ,తేలుకుంట్ల జానయ్య, పన్నాల లింగయ్య , రావిరాల నగేష్ , పంతంగి వీరయ్య పాల్గొన్నారు.



ప్రజాపక్షం/మునుగోడు: కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,మాజీ రాజ్యసభ సభ్యులు పాల్వాయి గోవర్ధన్ రెడ్డి ఎనిమిదవ వర్ధంతి సందర్భంగా మండల కేంద్రంలో సోమవారం ఆయన అభిమానులు,బిఆర్ఎస్ నాయకులు ఆయన చిత్రపటాన్నికి నివాళులర్పించి అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు పాల్వాయి వెంకట్ రెడ్డి, మారగోని అంజయ్య, మేకల శ్రీనివాస్ రెడ్డి, ఈద శరత్ బాబు, ఐతగోని విజయ్, ఎడవెల్లి సురేష్ కుమార్, దోటి కర్ణాకర్, దుబ్బ రాజశేఖర్, జిట్టగోని మల్లేష్, పద్మారావు, పందుల రాజేష్, సురిగి లింగస్వామి, వనం లింగయ్య పాల్గొన్నారు.

## అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఖబడ్దార్



ప్రజాపక్షం/తుర్కపల్లి: తుర్కపల్లి మండలం టిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో బిఆరెస్ మండల సెక్రటరీ జనరల్ శాగర్ల పరమేశ్ యాదవ్ మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తన స్థాయిని మరిచి ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ దూషించడం తగదని, హద్దులు మీరితే ఖబడ్దార్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆలేరు సోషల్ మీడియా కన్వీనర్ నల్ల శ్రీకాంత్, భూక్య రవీందర్నాయక్, హరి నాయక్ మాజీ ఎంపిటిసి భాస్కర్ నాయక్, రాజేష్ నాయక్, మాజీ సర్పంచులు సురేష్ నాయక్, ఇమ్మడి మల్లప్ప, భాస్కర్ నాయక్ పాల్గొన్నారు.

## దివ్యాంగులు ఉపకరణముల కోసం దరఖాస్తు చేసుకోవాలి

ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :తెలంగాణ దివ్యాంగుల సహకార సంస్థ, ద్వారా 2024/25 ఆర్థిక సంవత్సరమునకు గాను శారీరక దివ్యాంగులకు, బధిర దివ్యాంగులకు, అంద దివ్యాంగులకు మానసిక దివ్యాంగుల సహాయార్థం 100 సబ్సిడీ తో అర్హులైన దివ్యాంగులు ఉపకరణముల కొరకు ఈనెల 7 నుండి 18 వరకు ఆన్లైన్ ద్వారా దరఖాస్తులు స్వీకరించబడుతుందని విద్యాంగు ల జిల్లా అధికారి క్రిష్ణవేణి సూచించారు.రెట్రోఫిట్టెడ్ మోటోరైజ్డ్ వెహికిల్స్, బ్యాటరీ వీల్ చైర్స్, మొబైల్,బిజినెస్ బ్యాటరీ ట్రైసైకిల్, బ్యాటరీ మినీ ట్రేడింగ్ ఆటో వెహికిల్, హైబ్రిడ్ వీల్ చైర్, వీల్ చైర్స్, ల్యాప్ టాప్, టాబ్స్, 5జి స్మార్ట్ ఫోన్స్, మూడు చక్రముల రిక్షాలు, వీల్ చైర్స్, చంక కర్రలు, హియరింగ్, వాకింగ్ స్టిక్స్, స్మార్ట్ కేన్స్ ఎం సి ఆర్ చప్పల్ కొరకు ఆన్లైన్లో దరఖాస్తులు చేసుకోవాలని కోరారు.

# మూడు నెలలకు ఒకేసారి రేషన్ బియ్యం పంపిణీ

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** జిల్లా లోని రేషన్ కార్డు దారులకు ప్రభుత్వ ఆదేశాల మేరకు రానున్న వర్షాకాలము దృష్ట్యా మూడు నెలలకి జూన్, జులై, ఆగస్టు నెలలకు గాను ఒకే సారి సన్న బియ్యము పంపిణీ చేయాలని జిల్లా పౌర సరఫరాల అధికారి సూచించారు. రేషన్ కార్డు దారులు మూడు నెలలకు ఒకే సారి ఈ జూన్ మాసములోనే సన్న బియ్యము తీసుకోగలరని సూచించారు.. బియ్యం పంపిణీ ప్రక్రియ ఈనెల 30 వరకు కొనసాగుతుందనీ తెలిపారు.రేషన్ కార్డు దారులు సన్న బియ్యము పంపిణి విషయములో ఎలాంటి ఆందోళన చెంద వద్దని ప్రతి కార్డు దారునకి సన్న బియ్యము ఈనెల 30 వరకు పంపిణి చేయడం జరుగుతుందని వెల్లడించారు.

# ఉండవెల్లి మండలంలో రెవెన్యూ సదస్సులు

**ప్రజాపక్షం/ ఉండవల్లి :** ఉండవెల్లి మండల పరిధిలోని పరిధిలోని తక్కశిల ప్రగటూరు గ్రామంలో రెవెన్యూ సదస్సులు నిర్వహించినట్లు తాసిల్దార్ ప్రభాకర్ ఒక ప్రకటన తెలిపారు. సోమవారము భూ భారతి చట్టణంలో భాగంగా రైతు నుంచి దరఖాస్తులు స్వీకరించారు. తక్కశిల గ్రామంలో 13 దరఖాస్తులు భూ సమస్యల పై అందజేసినట్లు డిప్యూటీ తాసిల్దారు రమణారావు తెలిపారు. తాగటూరు గ్రామంలో మూడు దరఖాస్తులు రైతు భూ సమస్యల పై అందజేసినట్లు తాసిల్దార్ ప్రభాకర్ తెలిపారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సాయంత్రం వరకు కార్యక్రమం నిర్వహించినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్లు ,రెవెన్యూ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.



# ప్రజలంతా సంతోషాలతో ఉండాలి

### ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య

**ప్రజాపక్షం/మోటకొండూర్ :** మోటకొండూర్ ప్రజలంతా సుఖ సంతోషాలతో, అష్టైశ్వర్యాలతో, పాడి పంటలతో సుభిక్షంగా ఉండాలని ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. సోమవారం మోటకొండూర్ మండల కేంద్రంలో బోడ్రాయి పండుగలో పాల్గొనడానికి వచ్చిన సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం మండల కేంద్రంలో పున ప్రతిష్టించిన శ్రీ మహాలక్ష్మి, భూలక్ష్మి, బొడ్రాయి పండుగలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు యేల్లంల సంజీవరెడ్డి, మాజీ సర్పంచ్ వడ్డబోయిన శ్రీలత, టిపిస్ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు వంగపల్లి శ్రీనివాస్‌లతో కలిసి వేద పండితులు మణికంఠ శర్మచే పంచామృతాలతో అభిషేకాలను నిర్వహించి పట్టు వస్త్రాలను అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షులు గంగాపురం మల్లేష్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు బీర్ల శంకర్, జిల్లా ఉపాధ్యక్షులు కొంత మోహన్ రెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ భాస్కరుని రఘు నాథరాజు, మాజీ మండల అధ్యక్షులు సిరబోయిన మల్లేష్ యాదవ్, పట్టణ శాఖ అధ్యక్షులు బుగ్గ కొమురయ్య, మాజీ ఉపసర్పంచ్ రేగు శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకు టిఆర్ఎస్ శ్రేణుల నిరసన

ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మండల కేంద్రంలో జరిగే బొడ్రాయి పండుగలో పాల్గొనేందుకు వచ్చిన సందర్భంగా టిఆర్ఎస్ శ్రేణులు ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీలు పూర్తిగా అమలు చేయాలని నిరసన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎగ్గిరి కృష్ణ, బోట్ల నరసింహ, జివిలికపల్లి వెంకటేష్, బొట్ల పాండు, బొట్ల మహేష్, బాల్ద లింగం, బాల్ద ఐలయ్య, దడిగ మధు, నల్ల జాంగిర్ ,నకీర్త ఉప్పలయ్య, పల్లపు మధు, వంగపల్లి సురేష్, బోట్ల నవీన్, వడ్డబోయిన శీను, బోట్ల ప్రశాంత్, నాంపల్లి బాలకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# మోదీ గోది మీడియా అరాచక ప్రచారం రాజ్యమేలుతోంది

**ప్రజాపక్షం/యాదగిరిగుట్ట :** దేశంలో నరేంద్రమోడీ పదేండ్ల పాలనలో మోడీ గోది మీడియా అరాచక ప్రచారం దేశమేలుతోందని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎం.సాయిబాబు అన్నారు. సోమవారం యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహ ఫంక్షన్ హాల్‌లో యాదాద్రి భువనగిరి జిల్లా రాజకీయ శిక్షణ తరగతుల ప్రారంభ సూచికగా వారు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ అభివృద్ధి కన్నా ప్రజాస్వామిక విధానాలు రాజ్యమేలుతు న్నాయని అమెరికా తరహాలో అధ్యక్ష పాలన వైపు బిజెపి ప్రభుత్వం దేశంలో ప్రయత్నం చేస్తుందని వారు అన్నారు. భారతదేశానికి ఆత్మగా ఉన్న రాజ్యాంగాన్ని ధ్వంసం చేయాలనే కుట్ర బిజెపి చేస్తుందని దాన్ని తిప్పి కొట్టాలని ఆ బాధ్యత కమ్యూనిస్టుల మీద ఉందని వారు అన్నారు. 14 మంది ప్రధాన మంత్రులు రూ.50 లక్షల కోట్లు అప్పు చేస్తే 15వ ప్రధాన మంత్రిగా ఉన్న నరేంద్ర మోడీ రూ.170 లక్షల కోట్లు అప్పు చేశారని వారు ఎద్దేవ చేశారు. భారతదేశం ఆకలి సూచీలో 104 స్థానంలో ఉంటే దీన్ని ఏరకంగా అభివృద్ధి అనాలి అని వారు ప్రశ్నించారు. మోడీ పాలన వ్యతిరేకంగా




దేశభక్తులంతా పోరాటాలకు సిద్ధం కావాలని వారు పిలుపునిచ్చారు. శిక్షణ తరగతుల ప్రారంభ సూచికగా జెండా ఆవిష్కరణ పార్టీ మండల కార్యదర్శి బబ్బురి పోశెట్టి చేశారు. అనంతరం ప్రారంభ సభ అధ్యక్షులుగా పట్టణ కార్యదర్శి నూకల భాస్కర్ రెడ్డి, ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్, రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నరసింహ, బట్టుపల్లి అనురాధ, కార్యదర్శివర్గ సభ్యులు కల్లూరి మల్లేశం, దాసరి పాండు, జెల్లెల పెంటయ్య, బూరుగు కృష్ణారెడ్డి, గుంటోజు శ్రీనివాసచారి, జిల్లా కమిటీ సభ్యులు, యాదగిరిగుట్ట నాయకులు ఎస్.కె లతీఫ్, కాల్నే స్వామి, జోగు శ్రీనివాస్, ఎస్‌కె షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

# పునరావాసం కల్పించండి

**ప్రజాపక్షం/చండూరు:** నల్లగొండ జిల్లా చండూరు మండలం బంగారిగడ్డ గ్రామంలో ఇటీవల ఆర్ అండ్ బి అధికారులు రోడ్డు వెడల్పు కార్యక్రమంలో భాగంగా 66 ఫీట్ల రోడ్డు ఉండే విధంగా మార్కింగ్ చేశారు. ఈ విధంగా ఉంటే ఆ పరిధిలో రోడ్డు వెంబడి ఉన్న ఇండ్ల కుటుంబాలు ఇండ్లు కోల్పోతున్నారని వారికి పునరావాసం కల్పించాలని కోరుతూ సోమవారం నల్లగొండలోని గ్రీవెన్స్‌డేలో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠికి వినతి పత్రం అందజేశారు.



సానుకూలంగా స్పందించిన కలెక్టర్ ఇండ్లు కోల్పోతున్న వారికి న్యాయం జరిగే విధంగా చూస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు.

# ట్యూబెక్టమీ ఆపరేషన్ వికటించి మహిళ మృతి

### అనంత హాస్పిటల్ సిబ్బందితో కుటుంబ సభ్యుల వాగ్వాదం

### న్యాయం చేయాలని వేడుకోలు

**ప్రజాపక్షం/ జోగులాంబ గద్వాల ప్రతినిధి:** ముగ్గురు పిల్లల ఓ తల్లికి ఓ ఆస్పత్రి వైద్యులు చేసిన గర్భ నిరోధక అపరేషన్ వికటించింది. శరీరంలో ఇన్ఫెక్షన్ సోకి మహిళ మృతి చెందిందని డాక్టర్లు అంటుండగా వైద్యుల నిర్లక్ష్యం కారణంగానే ఆమె చనిపోయిందంటా మృతురాలి కుటుంబసభ్యులు, బంధువులు ఆస్పత్రి ఎదుట హాస్పిటల్ సిబ్బందిని ప్రశ్నించారు. జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని అనంత హాస్పిటల్ వద్ద ఈ ఘటన చోటుచేసుకుంది. రాయచూర్ జిల్లాలోని హల్దర్తి గ్రామానికి చెందిన దానమ్మ (25) కు ముగ్గురు పిల్లలు ఉన్నారు. గత నెల 28 న కిటి దొడ్డి మండలంలోని మల్లాపురం తండాకు చెందిన బంధువుల సూచన మేరకు ఆమెకు గద్వాలలోని అనంత హాస్పిటల్ లో వైద్యులు కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేయగా 29 న డిశ్చార్జ్ చేశారు. ఇంటి దగ్గర వాంతులు, జ్వరం రావడంతో తిరిగి 31 వ తేదీన హాస్పిటల్ లో జాయిన్ అయింది. వైద్యులు పరీక్షించగా మెరుగైన వైద్య కోసం కర్నూలులోని ఓమ్ని హాస్పిటల్ కు తరలించారు. అక్కడ ఆపరేషన్ చేయగా కడుపులో ఇన్ఫెక్షన్ తగ్గకపోవడంతో మహిళ మృత్యువాత పడ్డారు. పెన్స్ బోనుటెన్ డ్యూటో, ప్యూఫూటరీ కోలన్ రిసెప్రిక్, రిఫ్యాక్టరీ ఫాక్ తో బాధపడుతుండగా చికిత్స వికసించి సెప్టిక్‌షాక్, కౌడిజెన్క్ షాక్, కార్డియో పెలోనీ కారణంగా మహిళ మరణించిందని డెత్ రిపోర్టులో పేర్కొన్నారు. మహిళ మృతికి వైద్యుల నిర్లక్ష్యమే కారణమని హాస్పిటల్ సిబ్బంది తో బాధిత మహిళ బంధువులు వాదించారు. మెరుగైన చికిత్స కోసం ఉస్మానియా ఆసుపత్రికి సూచించామని, కర్నూల్ లో జరిగిన ఆపరేషన్ తో మాకు సంబంధం లేదని ఆసుపత్రి వైద్యుడు తెలిపారు. కూలీ పనిలో చరువు పనులు చేస్తూ జీవనం సాగించేదని, అలాంటి ఆరోగ్య కలిగిన మహిల డాక్టర్లు వైద్యం చేయడంతో నిర్లక్ష్యం కారణంగానే మృతి చెందిందని మహిళా బంధువులు కన్నీరు మున్నిరయ్యారు. ఇప్పటికే నాలుగు లక్ష ల ఖర్చు



పెట్టామని, ముగ్గురు చిన్న పిల్లలు ఉన్నారని, నిరుపేద కుటుంబానికి న్యాయం చేయాలని ఆస్పత్రి యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. విచారణ చేపడతాం డిఎంహెచ్‌వో సిద్ధప్ప గర్భ నిరోధక ఆపరేషన్ వికటించి మహిళ మృతి చెందిన సంఘటన ప్రజాపక్షం ప్రతినిధి ద్వారా తెలిసింది హాస్పిటల్ లో జరిగిన ఘటన పై పూర్తిస్థాయిలో విచారణ చేపట్టి, బాధ్యుల పై చర్యలు తీసుకుంటాం.



# విద్యుత్ అంతరాయాన్ని నివారించాలి

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** పట్టణంలోని పానగల్ రోడ్డులో గల 3, 18, 19 వార్డుల్లో తరచూ విద్యుత్త అంతరాయాన్ని నివారించుటకై పానగల్, శ్రీనగర్ కాలనీకీ వెంటనే 11 కెవి విద్యుత్తోపైన్ ఏర్పాటు చేయలని మాజీ మున్సిపల్ కౌన్సిలర్ కొండూరు సత్యానారాయణ జిల్లా కలెక్టర్ ను కోరారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో కలెక్టర్కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణ పరిధిలోని పానగల్ రోడ్డు శ్రీనగర్ కాలనీ, , ఆదిత్యకాలనీ, అమూల్య కాలనీ, నందీశ్వర్ కాలనీ, శ్రీరాం నగర్ కాలనీ, రామక్రిష్ణానగర్ తదిత ర ప్రాంతాల్లో లో వోల్టేజ్ సమస్యతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వెంటనే.100 కె.వి 160 కెవి విద్యుత్ ట్రాన్ఫార్మాలను ఏర్పాటు చేయాలని విద్యుత్ అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో పేర్ల అశోక్, పెరిక యాదయ్య, ముశం దశరథ, వెంకన్న, కట్లకుంట్ల పెద్దులు, మేడి. నర్సింహశివ నిమ్మనగొటి సైదలు,కవిత., క్రిష్ణవేణి తదితరులు పాల్గన్నారు.

# జిపిఐ పొగాకు కంపెనీ రైతులను ఇబ్బంది పెడుతున్నారు



**ప్రజాపక్షం/ఎర్రవల్లి:** భారతీయ జనతాపార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో రామచంద్రారెడ్డి మాట్లాడుతూ జిపిఏ పొగాకు కంపెనీ వారు పొగాకు కాట వేయకుండా నెలలు తరబడి ఇబ్బంది పెడుతున్నారు. నారా పేరుతో ఎకరాకు 7000/ వసులు 18500/ లు క్వింటాలకి అగ్రిమెంట్ చేసుకుని కొందరు రైతులకు కేవలం క్వింటాలకు 10000 మాత్రమే ఇచ్చారు. కేవలం చాగపురం గ్రామంలో 600 బేల్స్ పొగాకు ఇంకా కంపెనీ వారు తీసుకోలేదు. ప్రతి ఎకరాకు 50000 రైతులకు పెట్టుబడి అయింది. విఎస్‌టి అలయన్స్ కంపెనీ వారు జిల్లాలో దాదాపు అందరు రైతులతో పొగాకు తీసుకొన్నారు. కావున వెంటనే జిపిఏ కంపెనీ వారు వెంటనే తీసుకోవాలని రామచంద్రారెడ్డి డిమాండు చేశారు. లేని పక్షంలో రైతుల తరపున పోరాటం చేస్తామని రాబోయే కాలంలో కూడా కంపెనీ నిర్వాకం బయటపెడుతాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇటిక్యాల మండల అధ్యక్షులు అబ్దుల్లా, అయిజ పట్టణ మరియు మండల అధ్యక్షులు కంపాటి భగత్‌రెడ్డి , గోపాలకృష్ణ, బెల్లంకొండ నాగరాజు, లక్ష్మణాచారి, రాజశేఖర్, రైతులు బోయ వెంకట్రాములు, కురువ నరసింహులు, వడ్డే శివ, బి.రాఘవేంద్ర, గొల్ల తిమ్మప్ప, బోయ కృష్ణయ్య, రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ప్రజావాణిలో 52 దరఖాస్తుల

ప్రజాపక్షం/జోగులాంబ గద్వాల ప్రతినిధిః ప్రజా సమస్యలకు సంబంధించిన దరఖాస్తులను సత్వరమే పరిశీలించి పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బి.ఎం సంతోష్ జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయం సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్లు లక్ష్మీ నారాయణ, నర్సింగరావు లతో కలిసి జిల్లా కలెక్టర్ దరఖాస్తులను స్వీకరించారు. అర్జీదారులు దరఖాస్తులలో పేర్కొన్న సమస్యలపై క్షుణ్ణంగా పరిశీలించి వెంటనే పరిష్కరించుటకు తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ప్రజావాణిలో మొత్తం 52 దరఖాస్తులు అందాయని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# కొత్తగూడెంలో మిన్నంటిన సిపిఐ శ్రేణుల సంబురాలు

- ఎంఎల్‌ఏ కూనంనేనిపై వేసిన అనర్హత పిటీషన్ డిస్మిస్ చేసిన హైకోర్టు
- మోటార్ సైకిళ్ల ర్యాలీ, బాణాసంచా కాల్పులు







**ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం :** ఎంఎల్‌ఏ కూనంనేని సాంబశివరావుపై ప్రత్యర్థి ప్రోద్బలంతో ఓ వ్యక్తి వేసిన అనర్హత పిటీషన్‌ను ఏడాదిన్నర నిరీక్షణ అనంతరం గౌరవ తెలంగాణ హై కోర్టు సోమవారం డిస్మస్ చేసింది. అనర్హత పిటీషన్ డిస్మస్ కావడంతో నియోజకవర్గంలోని సిపిఐ శ్రేణులు సంబురాలు జరుపుకున్నారు. స్థానిక జిల్లా సిపిఐ కార్యాలయం శేషగిరిభవన్ నుండి మోటార్ సైకిళ్లతో భారీర్యాలీ నిర్వహించారు. ప్రధాన సెంటర్లలో బాణాసంచా పేల్చి ఆనందాన్ని చాటుకున్నారు. ర్యాలీ సందర్భంగా సెంటర్లలో జరిగిన సభల్లో నాయకులు మాట్లాడుతూ దొడ్డిదారిన అందలం ఎక్కుదామనుకున్న ప్రత్యర్థులకు గౌరవయ న్యాయస్థానం ఇచ్చిన తీర్పు చెంపపెట్టు అని, ఇది ప్రజల గెలుపుగా చెప్పారు. అప్రజాస్వామిక పదవి పొందాలనుకోవడం అవివేకం అని, ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవ హైకోర్టు పరిగణలోనికి తీసుకుని న్యాయమైన తీర్పు వెలువరిచిందన్నారు. కూనంనేని నేతృత్వంలో నియోజకవర్గం అన్ని విధాలుగా అభివృద్ధి సాధిస్తున్న తరుణంలో జీర్ణించుకోలేని కొందరు అభివృద్ధిని, కూనంనేని చేస్తున్న కృషిని అడ్డుకునేందుకు కుట్రలు, కుతంత్రాలు చేస్తున్నారని మండిపడ్డారు. ఎవరు ఎన్ని కుట్రలు పన్నినప్పటికీ నియోజకవర్గం అన్ని విధాలుగా అభివృద్ధి సాధిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దుర్గరాశి వెంకటేశ్వర్లు, చలిగంటి శ్రీనివాస్, జిల్లా సమితి సభ్యులు కంచర్ల జమలయ్య, వాసిరెడ్డి మురళీ, మునిగడప వెంకటేశ్వర్లు, గెడ్డాడు నగేష్, భూక్యా శ్రీనివాస్, కే రత్నకుమారి, ఎక్‌కే ఫహీమ్, పాలమూరి శ్రీనివాస్, మాచర్ల శ్రీనివాస్, పల్లపోతు సాయి, పోరెడ్డి శ్రీనివాసరెడ్డి, యూసుఫ్, ధర్మరాజు, బోయిన విజయ్ కుమార్, సత్యనారాయణ చారి, గుత్తుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగులు అన్ని రంగాల్లో రాణించాలి

- అదనపు కలెక్టర్ వేణుగోపాలరావు



**ప్రజాపక్షం/భద్రాచలం :** దివ్యాంగులు అన్ని రంగాల్లో రానించాలని జిల్లా అదనపు కలెక్టర్ వేణగోపాలరావు అన్నారు. సోమవారం పాత కొత్తగూడెంలోని తెలంగాణ స్కూల్ నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమానికి ఆయన హాజరై దివ్యాంగులకు సహాయ ఉపకరణాలు అందజేశారు. జిల్లా సంక్షేమాధికారి స్వర్ణలత లెనినా అధఅయక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ దివ్యాంగుల దినచర్యలో భాగంగా ఈ సహాయ ఉపకరణాలు ఉపయోగపడతాయన్నారు. ప్రభుత్వం అందజేసే సంక్షేమ పథకాలను నియమైన అర్హులకు అందజేయాలని సూచించారు. గత అక్టోబర్ నెల్లో జిలాల్లోని గుండాల, భద్రాచలం, అశ్వారావుపేట, పాల్వంచ ఐడిఓసిలో సహాయ ఉపకరణాల పంపిణీ జరిగిందని, ఎంపికైనా 440 మంది దివ్యాంగులలకు 1057 మందికి రూ.1.11 కోట్ల ఖర్చుతో సహాయ ఉపకరణాలు పంపిణీ చేసినట్లు తెలిపారు. లబ్దిదారులకు బ్యాటరీ ట్రై సైకిళ్లు, వీల్ చైర్స్, వినికిడి యంత్రాలు, సిపి చైర్స్, చంక కర్రలు అందించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో జడ్పి సిఇఓ నాగలక్ష్మి, డిఎంహెచ్‌ఓ భాస్కర్ నాయక్, సిడిపిఓ పద్మశ్రీ, ఐఇడి శ్రీరాం, టివిపిఎస్ అధ్యక్షులు సతీష్, డిసిపిఓ హారి కుమారి, సఖి అడ్మిన్ శుభశ్రీ, హబ్ కో ఆర్డినేటర్ రూప, చైల్డ్ లైన్ కో ఆర్డినేటర్ సందీప్, ఐసిడిఎస్ సూపర్వైజర్లు, కార్యాలయ సిబ్బంది, వరప్రసాద్, నరేష్, ప్రవీణ్, అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

# నిజం గెలిచింది.. కోర్టులో నిరూపితమయ్యింది





**ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం :** నిజం గెలిచింది. ఆ విషయం కోర్టులో నిరూపణ అయ్యిందని, ప్రజా తీర్పును అపహాస్యం పాలు చేద్దామని కొందరు స్వార్థపురులు ప్రయత్నించి కోర్టు తీర్పుతో భంగపడ్డారని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం హర్షం వ్యక్తం చేశారు. ఆలస్యమైనా ధర్మమే ఎప్పటికైనా గెలుస్తుందన్నారు. కొత్తగూడెంకు చెందిన అగర్వాల్ ఎంఎల్‌ఏ కూనంనేనిపై వేసిన అనర్హత పిటీషన్‌ను గౌరవ హై కోర్టు సోమవారం డిస్మస్ చేయడంతో పాల్వంచలో సిపిఐ శ్రేణులు చేసిన సంబురాలు అంబరాన్నంటాయి. పాల్వంచలోని చంద్రా రాజేశ్వరరావు భవన్ నుండి పాల్వంచ పట్టణంలోని ప్రధాన కూడలి వరకు టపాసులు కాలుస్తూ ప్రదర్శన నిర్వహించారు. కూనంనేనికి అనుకూలంగా తీర్పు వెలువడటంతో తమ ఆనందాన్ని ప్రజలతో పంచుకున్నారు. కూనంనేని జిందాబాద్, సిపిఐ జిందాబాద్ అంటూ పెద్దపెట్టున నినాదాలు చేస్తూ ఎర్రజండాలతో ముందుకు సాగారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి అడుసుమల్లి సాయిబాబా, మండల కార్యదర్శి వీసంశెట్టి పూర్ణచంద్రరావు, జిల్లా సమితి సభ్యులు బండి నాగేశ్వరరావు, ఉపుశెట్టి రాహుల్, గుండాల నాగరాజు, నాయకులు అన్నారపు వెంకటేశ్వర్లు, నిమ్మల రాంబాబు, మన్నెం వెంకన్న, రహమాన్ గౌస్, వైఎస్ గిరి, వేముల రాజశేఖర్, కోరె కృష్ణ, రామారావు, సర్వయ్య తదితరులు పాల్గొన్నారు.

# కుట్ర పూరిత రాజకీయాలకు చెంపపెట్టు

- సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా



**ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం :** కొత్తగూడెం ఎంఎల్‌ఏ కూనంనేని సాంబశివరావుపై వేసిన అనర్హత పిటీషన్‌ను గౌరవ హై కోర్టు డిస్మిస్ చేయడం కుట్రపూరిత రాజకీయలకు చెంపపెట్టు అని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కే సాబీర్ పాషా అన్నారు. ఈ మేరకు సోమవారం ఆయన స్పందిస్తూ నియోజకవర్గ ప్రజలు కూనంనేనిని ఏక పక్షంగా కోరుకున్నారని, ప్రజాస్వామ్య పద్దతిలో గెలిచిన కూనంనేనిని అర్హుడు కాదంటూ తప్పుడు కేసులు బనాయించి ఇబ్బందులకు గురిచేసేందుకు ప్రయత్నాలు జరిగాయన్నారు. ప్రజ అభిష్టానికి విరుద్ధంగా దొడ్డిదారిన అందలం ఎక్కుదామనుకున్న వారికి కోర్టు గట్టి సమాధానం చెప్పిందన్నారు. నియోజకవర్గాభివృద్ధికి అడ్డంగులు తొలగిపోయాయని భవిష్యత్‌లో రెట్టింపు ఉత్సాహంతో కూనంనేని ప్రజలను సేవలందిస్తారని, నియోజకవర్గాన్ని సమగ్రాభివృద్ధి చేస్తారని స్పష్టం చేశారు.

# గిరిజనుల సమస్యలు పరిష్కరించాలి



**ప్రజాపక్షం/భద్రాచలం :** గిరిజనుల సమస్యలు పరిష్కరించేందుకు ఐటిడిఏలోని వివిధ విభాగాల్లో పనిచేస్తున్న అధికారులు కృషి చేయాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి రాహుల్ అన్నారు. సోమవారం వివిధ ప్రాంతాల నుండి గిరిజన దర్బారుకు వచ్చిన గిరిజనుల నుండి ఆయన విన్నపాలు స్వీకరించారు. పరిశీలించిన అనంతరం వాటిని ఆయా శాఖల అధికారులకు బట్వాడా చేశారు. ఈసందర్భంగా పిఓ మాట్లాడుతూ ప్రతీ దరఖాస్తులు అధికారులు పరిశీలించి పరిష్కరించాలని, పరిష్కారానికి నోచుకోని వాటిపై సమగ్ర వివేదిక అందించాలన్నారు. స్వయం ఉపాధి కోసం మాత్రమే గిరిజనులు దరఖాస్తులు సమర్పించాలని, అందుకు సంబంధించిన అన్ని రకాల జిరాక్సు కాపీలు దరఖాస్తుతో ఉంచాలన్నారు. పోడుభూములు, బోర్లు, చదువులు, ఇసుక సొసైటీలు, దీర్ఘ కాలిక వ్యాదులకు వైద్యం తదితరాలపై దరఖాస్తులు అందాయి. ఈ కార్యక్రమంలో ఏపిఓ జనరల్ డేవిడ్ రాజ్‌తో పాటు డిడి మణెమ్మ, ఎస్‌డిసి రవీంద్రనాద్, ఇఇ హరీష్, ఎస్‌ఓ భాస్కర్, ఏఓ సున్నం రాంబాబుతో పాటు పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

# పేదల సొంతింటి కల సాకారం



**ప్రజాపక్షం/నేలకొండపల్లి :** నిరుపేదల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందిని కాంగ్రెస్ పార్టీ భైరవునిపల్లి గ్రామ అధ్యక్షుడు గోళ్ల శ్రీనివాస్ రావు అన్నారు. సోమవారం గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ముగ్గు పోసి పూజా చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ పాలనలో రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి చెందిందని తెలిపారు. అర్హత గల ప్రతి ఒక్కరి కి సంక్షేమ పథకాలు అందుతాయని చెప్పారు. ఇందిరమ్మ ఇళ్లు ను శర వేగంగా పూర్తి చేయాలి అని తెలిపారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మరికంటి రమేష్, గండు సైదులు,మల్లెబోయిన శ్రీనివాస్ రావు, నూక నాగయ్య, సిపిఐ నాయకులు కనకబండి సీతారాములు, పోలంపల్లి నారాయణ, ఆలేటి మహేష్, కుంచం భిక్షం, కనకబండి రామయ్య, చల్లా అప్పయ్య తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కాంగ్రెస్ కార్యాలయాన్ని సందర్శించిన డిప్యూటీ సిఎం భట్టి, మహేష్‌కుమార్ గౌడ్, పొన్నం



**ప్రజాపక్షం/ఖమ్మం టౌన్ :** నగరంలోని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని డిప్యూటీ సిఎం మల్లు భట్టివిక్రమార్క, టిపిసిసి అధ్యక్షులు మహేష్‌కుమార్ గౌడ్, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు ఎన్ని అడ్డంకులు సృష్టించాలని ప్రతిపక్షాలు చూసినా కుల గణనను నిష్పాక్షపాతంగా ఎటువంటి తప్పులు లేకుండా శాస్త్రీయబద్దంగా పూర్తి చేసినట్లు వారు తెలిపారు. పేద, బడుగు, బలహీన వర్గాల సంక్షేమం కోసం ఇందిరమ్మ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. బిసిలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించడంతో పాటు విద్య, ఉపాధి రంగాల్లో రిజర్వేషన్ కల్పించేవిధంగా బిల్లులు ఆమోదించడం జరిగిందన్నారు. కాంగ్రెస్ పార్టీ అందరికి సముచిత స్థానం కల్పిస్తుందన్నారు. సామాజిక న్యాయం పాటిస్తుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర హస్తకళల సంస్థ ఛైర్మన్ నాయుడు సత్యనారాయణ, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ ఛైర్మన్ రాయల నాగేశ్వరరావు, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, మహిళా అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, కిసాన్ సెల్ అధ్యక్షులు మొక్కా శేఖర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.